క్లుప్తంగా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉదయ్‌బాబు

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ్‌బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై మండలస్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. వ్యాస రచన పోటీల్లో మొదటి స్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థి సాహిజాన్ నిలిచారు. కార్యక్రమంలో ఎంఈవో ఉదయ్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



వ్యాసరచన పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కౌటాల: ప్రతీ ఒక్కరు ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువత ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటుతోనే ప్రజాస్వామంలో మార్పు సాధ్యమని తెలిపారు. ఉపాధ్యాయులు రమేశ్, తులసీరాం, ధర్మయ్య, గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి

సిర్పూర్(టి): చట్టాలపై మహిళలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కాగజ్‌నగర్ డివిజన్ షీటీం సభ్యురాలు సునీత అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురైతే వెంటనే షీటీం సంప్రదించాలన్నారు. పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు సదాశివుడు, షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

సరుకులు అందజేత



సరుకులు అందజేస్తున్న నాయకులు

కౌటాల: మండలంలోని కనికి గ్రామానికి చెందిన బుర్రి బాపు ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోవడంతో శుక్రవారం బాధిత కుటుంబానికి ఆదివాసీ కొలవర్ సంక్షేమ సంఘం, కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నాయకులు నిత్యావసర సరుకులు అందజేశారు. డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ కుమురం మాంతయ్య, ఆదివాసీ కొలవర్ సంఘం జిల్లా అధ్యక్షుడు డబ్బా బాపు, నాయకులు బ్రహ్మయ్య, ఆదే వసంత్‌రావు, వెంకటేశ్, ప్రసాద్, బాపు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

'రైతు ఆత్మహత్యల పాపం బీఆర్‌ఎస్‌దే'

బోథ్: రైతు ఆత్మహత్యల పాపం బీఆర్‌ఎస్‌దేనని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ఆరోపించారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న సొంత మండలంలోనే, ఆయన అధికారంలో ఉన్నప్పుడే ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరిగాయన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మహత్యల నివారణపై కమిటీ వేయడం శోచనీయమన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, రైతు నాయకుడు గడ్డలు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబుద్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బోథ్: తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కళాశాల ప్రిన్సిపాల్ విఠల్ ఆవిష్కరించారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ చింతల రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు జయరాజ్, ఉదయ్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, నామ్‌దేవ్, అనిల్, నగేశ్, లక్ష్మీపతి, వనజ తదితరులు పాల్గొన్నారు.

భక్తజన సంద్రం..!



మర్రి చెట్టుకు మొక్కుతున్న భక్తులు



గుహలోపల పూజలు చేస్తున్న మహారాష్ట్ర మహిళలు



జెండాలకు మొక్కుతున్న కటోడాలు



సంప్రదాయ డోలు వాయిస్తున్న భక్తులు

మహారాష్ట్ర సరిహద్దులోని కెరమెరి మండలం మహరాజ్‌గూడ గ్రామ సమీపంలో కొలువుదీరిన జంగుబాయి క్షేత్రం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. తెలంగాణలోని ఆదివాసీలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు చెందిన భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. ఈ నెల 1 పుష్యమాసం నుంచి ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 28న ముగియనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంరావు, గౌరవాధ్యక్షుడు మరప బాజీరావు తెలిపారు. – కెరమెరి



పోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు



సంప్రదాయ వంటకాలు చేస్తున్న మహిళలు



చంద్రాపూర్ జిల్లా భక్తులు



రావుడ్ దేవత వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ముగిసిన గ్రామసభలు

- అర్హుల జాబితా చదివి వినిపించిన అధికారులు
- పేర్లు లేని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచన

కెరమెరి: అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డీఎస్‌వో వినోద్ అన్నారు. ప్రజల దగ్గర నుంచి సంక్షేమ పథకాల అభిప్రాయాల సేకరణ కోసం శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి లేని నిరుపేదలు, ఈజీఎస్‌లో 20 రోజులు పనిచేసిన కుటుంబాలను గుర్తించి ఏడాదికి రూ. 12 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు ఇంటింటికి సర్వే చేశారని, అర్హులైన వారి జాబితా గ్రామ సభలో చదివి వినిపిస్తామని అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. తహసీల్దార్ దత్తుప్రసాద్, ఎంపీడీవో అంజద్‌పాషా తదితరులు ఉన్నారు.

లింగాపూర్‌లో..

లింగాపూర్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామని సిర్పూర్(యూ) మండల ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని మహాగాం, బాండేయర్, నేట్నూర్ గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. అర్హుల జాబితాలను గ్రామ సభల్లో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారు మండల కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

లింగాపూర్‌లో..

లింగాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పిక్లాతండా, లింగాపూర్ గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి.



లింగాపూర్: సిర్పూర్(యూ) మండలం మహాగాంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణారావు

ఇన్‌చార్జి తహసీల్దార్ పెద్దిరాజు మాట్లాడుతూ పేర్లు రాని వారు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీవో రజనీకాంత్, ఏవో సంజయ్‌కుమార్, ఏపీవో చంద్రయ్య, ఎస్సై గంగన్న తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణిలో..

తిర్యాణి: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని మండల ప్రత్యేకాధికారి రమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హుల జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాబితాలో కొంతమంది అనర్హుల పేర్లు రావడంతో ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీవో షాకీర్ ఉస్మాని, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఏఈవో వినోద్ తదితరులు ఉన్నారు.

దహెగాంలో..

దహెగాం: ప్రజాపాలన గ్రామ సభలు ఈనెల 21 నుంచి ప్రారంభం కాగా శుక్రవారం ముగిశాయి. మండల కేంద్రంతో పాటు మొట్లగూడ, రాంపూర్, పెసరికుంట, చంద్రపల్లి పంచాయతీలలో పంచాయతీల ప్రత్యేకాధికారులు నిర్వహించారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలపై పంచాయతీల వారిగా జాబితాను ప్రజల ముందు చదివి వినిపించారు. అర్హులకు పథకాలు మంజూరవుతాయని అధికారులు సూచించారు. ప్రత్యేకాధికారులు లలిత, ఆత్మారాం పాల్గొన్నారు.



తిర్యాణి: మాట్లాడుతున్న రమాదేవి



కెరమెరి: మాట్లాడుతున్న అధికారులు

2కే రన్ విజయవంతం చేయాలి

వాంకిడి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శుక్రవారం సంఘం నాయకులు తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొనే యువతకు టీషర్ట్‌లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఖోబ్రగడె విలాస్, దుర్గం హంజరాజ్, ఉప్రె విజయ్, సురేశ్, రోషన్, మనోజ్, దుర్గం దీపక్, జాడె పాండు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు

'పీడీఎస్‌యూ విలీనసభ జయప్రదం చేయండి'

వాంకిడి: ఈనెల 28న ఖమ్మంలో నిర్వహించే రెండు పీడీఎస్‌యూ కమిటీల విలీన సభ కార్యక్రమాన్ని విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పీడీఎస్‌యూ రెండు కమిటీలుగా ఉండి అనేక విద్యార్థి సమస్యలపై సమరశీల పోరాటాలు సాగించిందని, రెండు కమిటీల విలీనం అనంతరం బలమైన సంఘంగా ఏర్పడి విద్యార్థుల హక్కుల కోసం మరింత పోరాటాలు సాగిస్తుందన్నారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు లెనిన్, నాయకులు శ్రీకాంత్, నంద కిశోర్, హరిదాస్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సింగరేణి పాఠశాల సందర్శన



వన విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎడ్యుకేషన్ జీఎం శ్రీనివాస్

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలను సింగరేణి ఎడ్యుకేషన్ జీఎం జి. శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. పాఠశాల ఆవరణలోని వన విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పరీక్షలకు విద్యార్థులను మానసికంగా, శారీరకంగా సన్నద్ధం చేయాలని సూచించారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం రవితేజ, పీఈటీ భాస్కర్, ఉపాధ్యాయులు ఆర్ల రెడ్డి, బాబునాయక్, వీరన్న, వెను మనోహర్, స్వరూప, పద్మావతి, నరేష్ పాల్గొన్నారు.

గంగాపూర్ జాతరకు సౌకర్యాలు కల్పించాలి

రెబ్బెన: గంగాపూర్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న జాతరలో సింగరేణి యాజమాన్యం తరఫున సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్‌ను కోరారు. గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఆయనను కలిసి జాతర విజయవంతానికి సింగరేణి యాజమాన్యం సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, సీనియర్ కాంగ్రెస్ నేత మోడెం సుదర్శన్‌గౌడ్, ఐఎన్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంగెం ప్రకాశ్‌రావు తదితరులు ఉన్నారు.



శాలువాతో సన్మానిస్తున్న నాయకులు

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రెబ్బెన: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని గిరిజన సంక్షేమ శాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి పూర్క ఉద్దవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోలేటి విలేజ్‌లో గల ఐటీడీఏ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ టీచింగ్ డైరీ నిర్వహణ, రాత్రి సూపర్‌వైజింగ్ డ్యూటీ, స్లిప్ టెస్ట్‌ల నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏసీ ఆర్పీ రాథోడ్ రవీందర్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, గణపతి, అనూష తదితరులు పాల్గొన్నారు.



భోజనాలను పరిశీలిస్తున్న పూర్క ఉద్దవ్

'రైతుభరోసా'కు దరఖాస్తు చేసుకోవాలి

కౌటాల: అర్హులైన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో రామిళ్ల రేష్మిత అన్నారు. శుక్రవారం మండలంలోని గురుడుపేట రైతు వేదికలో రైతు భరోసా పథకానికి రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఆమె మాట్లాడుతూ గతంలో రైతు బంధు వచ్చిన రైతులు పథకానికి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా పట్టా పుస్తకాలు వచ్చిన రైతులు ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా బుక్, పట్టా పాసు పుస్తకంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు రైతువేదికలో సంప్రదించాలని తెలిపారు.



రైతుభరోసా కోసం దరఖాస్తు చేస్తున్న రైతులు

డిజిటల్ తరగతులు ప్రారంభం



డిజిటల్ పాఠాలు ప్రారంభిస్తున్న ఆడే ప్రకాశ్

కెరమెరి: మండలంలోని ధనోరా ఉర్దూ మీడియం పాఠశాలలో శుక్రవారం డిజిటల్ తరగులను ఎంఈవో ఆడే ప్రకాశ్ ప్రారంభించారు. ఇక నుంచి డిజిటల్ తరగతులు కొనసాగుతాయని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు తక్కువగా ఉందని, సంఖ్య పెంచాలన్నారు. ఇక్కడి నుంచి ఇతర గ్రామాలకు వెళ్లేవారు ఇదే పాఠశాలకు వస్తే సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉర్దూతో పాటు ఇంగ్లిషు పాఠాల బోధన చేస్తున్నామన్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కడేర్ల రంగయ్య, పాఠశాల చైర్మన్ మహ్మద్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు రాంబాబు

నార్నూర్: మండలంలోని తాడేహత్నూర్ సబ్‌సెంటర్ పరిధిలో ఉన్న 8 గ్రామాలకు చెందిన 29 మంది గర్భిణులకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాంబాబు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండే గర్భిణుల ఆరోగ్యంపై ఆశ, ఏఎన్ఎంలు శ్రద్ధ తీసుకోవాలన్నారు. సీహెచ్‌వో లక్ష్మి, హెచ్‌ఈవో తులసీదాస్ రాథోడ్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్, ఏఎన్ఎంలు సింధు, హెచ్‌ఏలు ఈశ్వర్ చౌహాన్, గోకుల్ రాథోడ్, జవహర్ లాల్ ఉన్నారు.

సీపీఎం రాష్ట్రమహాసభలు జయప్రదం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

నేరడిగొండ: సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అన్నమొల్ల కిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం రాష్ట్ర నాల్గవ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బృందాకారత్, బీవీ రాఘవులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు రేసు సురేందర్, మండల నాయకులు లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, శ్రావణ్, నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని ప్రతీ కుటుంబానికి 'ఆత్మీయ భరోసా' ఇవ్వాలి

బోథ్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కేవలం ఉపాధిహామీ జాబ్‌కార్డ్ ఉన్న వారికే కాకుండా భూమిలేని ప్రతీ కుటుంబానికి అందించాలని బీఆర్‌ఎస్ నాయకులు భీంరావ్ పాటిల్ శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది భూమిలేని నిరుపేదలు చిన్నా, చితక కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.